# మంద భీంరెడ్డి

అర్ధరాత్రి.....

పట్టణం సగం నిద్రబోయినా సగం నిశ్శబ్దయుద్ధంతో పోరాడుతోంది. అతడు రోడ్డు మీద నడుస్తున్నాడు. మెదడు నరాల్ని తెంపేసే ఆలోచనలో...

తన వాళ్ళందరికీ దూరంగా వచ్చి అయిదేళ్ళయినా... అందర్ని మరిచి హాయిగా వుంటున్నది. రెన్నెల్లు కూడా కాలేదామో...అప్పుడే మరో అవాంతరం..

ఎవర్ని మర్చిపోవాలనుకున్నాడో... ఆమే అనుకోకుండా ఎదురైంది. ఆరేళ్ళ తర్వాత ఆ చలిలో ఆమె గుర్తొచ్చి... మనసు మంచుగడ్డలా మారిపోయింది. ఆలోచనల్లో పడి నడిస్తే మృత్యువాహనంలా వచ్చిన లారీ ప్రక్కలోంచి దూసుకుపోయింది. తూలి గొయ్యిలో పడబోయినిల దొక్కుకున్నాడు.

అతడి కళ్ళు వర్షిస్తున్నాయి. తనగది చేరుకొవడానికి వేగంగా నడుస్తున్నాడు.

పేరు సుందర్ బి.ఎ. ఫస్ట్‌క్లాస్.. అయిదేళ్ళ కిందట. ఇప్పుడు దుర్గాటాకీస్‌లో గేట్ కీపర్‌గా.. పరిస్థితులు మనిషిని దిగజారుస్తాయి... అది ఆడది కల్పించిన పరిస్థితులైతే మగాడు మరీ పాతాళంలోకి పోతాడు. సుందర్ జీవితంలో అదే జరిగింది. ప్రేమించిన అమ్మాయితో పెళ్ళి జరుగలేదు. కన్నవాళ్ళతో కల్సివుండలేదు... ఫలితంగా ఇంటినుండి బయటికొచ్చాడు.

ఆమెను మర్చిపోవడానికే అయిదేళ్ళు పట్టింది. అనుకోకుండా... ఈ నగరంలో... ఆమె ఈ రోజు సెకండ్‌షో సినిమాకొచ్చింది అదీ నాలుగేళ్ళ బాబుతో బాల్కనీ గేటు వద్ద మామూలుగా టిక్కెట్లు చింపి ఇస్తున్నాడు. సినిమాకి జనం పల్చగా ఉన్నారు. అనుకోకుండా చూశారు. ఆమే... ఆమే...

సుచేతా....

గుండెకవాటాలు నిశ్చలమైపోయాయి. రక్తం కెరటంలా ఎగిసి మెదడును ఢీకొంది. కళ్ళలోకి ఫెళ ఫెళమని ప్రాకిన ఎర్రజీరలు...మబ్బు తెరలా కమ్ముకొచ్చిన నీటి పొరలు.

గతం మంచు పెళ్ళలా విరిగిపడింది.

ఉత్తరాలు...పార్కులు... సినిమాలు... దాగుడు మూతలు.. షికార్లు గతాన్ని మధ్యంతరంగా చెరిపేస్తూ వాస్తవంలోకి వచ్చేసరికి ఆమె ముందుకొచ్చింది. సుందర్ తలదించుకున్నాడు బయట పడకుండా! రెండు టికెట్లు ఇస్తూ ఆమె చేయి చాచింది. తీసుకున్న అతడికి వాటెని చించాలని పించలేదు... కారణం కాలేజీలో రాసిన ఏ కాగితం ఇచ్చినా భద్రంగా దాచుకున్నాడు కాబట్టి.

'మమ్మి మ్యాన్ రివ్యూ నడుస్తున్నట్టుంది' బాబు ముద్దు ముద్దుగా అన్నాడు. సుందర్ టికెట్లు చించి ఇచ్చాడు. ఆమె బాబు నెత్తుకొని తెరను తప్పుకొని లోపలికి వెళ్ళింది. ఆమెను వెనుక నుంచి చూశాడు. బాగా ఒళ్ళు చేసింది. చెక్కు చెదరని అందం. వాళ్ళాయన రాలేదా...? అదృష్ట వశాత్తు తనను గుర్తు పట్టలేదు. అనుకున్నాడు సుందర్.

సుచేత వెళ్ళి సీట్లో కూచుంది. ప్రక్క సీట్లో బాబు.. ప్రొజెక్టర్ ఫోకస్ తాలూకు గుడ్డి వెలుతుర్లో... చీర మెరుస్తోంది. సినిమా మొదలయ్యాక గేటు దగ్గరి తెరచాటున నిల్చొని అలాగే ఆమెను చూస్తుండిపోయాడు. సుందర్ ఇంటర్వెల్‌లో బాబుకి పాప్‌కార్న్ తినిపిస్తోంది. నవ్వుతూ బాబుకి ఏవో కబుర్లు చెప్తోంది. అదే నవ్వు... వెన్నెలని ఖైమాచేసి ఆమె అదరాల మీద అదినట్లు.. అందంగా ఆట పూర్తి కాగానే సుందర్ మేనేజర్ రూంలోంచి సుచేతను గమనించసాగుడు. ఉమె ఎవరి కొసమో దిక్కులు చూస్తోంది. ఎవరి కో మోసం..? కొంపదీసి తనను గుర్తు పట్టిందా...??

ముందుకు వెళ్ళాలా...

'వద్దు' అని హెచ్చరించింది అంతరాత్మ... అతడి గుండెలు ఎగిసి పడుతున్నాయి. ఏంటి బాబు.. ఏసీ గదిలో చెమట పడ్తోంది'' స్వీపర్ కొండయ్య అనేంత వరకు సుందర్ వాస్తవంలోకి రాలేదు.

ఆమె దిక్కులు చూస్తూనే మెట్లుదిగి థియేటర్ బయటికి వచ్చింది. ఓ కాఫీ కలర్ మారుతీకారు ఆమె ముందుకు రాగానే డోర్ తీసుకొని ఎక్కి కూర్చుంది.. బాబు కూర్చుకున్నాడు.

ఆమె ఇప్పటి దాకా చూసింది. డ్రైవర్ కోసమేమో? కారు కదిలిపోయింది.

సుందర్ చెక్కిలిపై ఓ కన్నీటి బిందువు మెరిసింది గదికొచ్చేసరికి. గబగబా బ్రీఫ్‌కేస్ తెరచి ఆమె ఫోటో తీసాడు... కసి క్కొద్దీ నేలకుకొట్టాడు... అద్దం మాత్రమే పగిలింది... ఆమె నవ్వుతూనే వుంది చెక్కు చెదరకుండా.... ఏదో ఉన్మాదం ప్రవేశించి గదంతా చిందర వందర చేశాడు. కసి... కసి... పగిలిన గాజు ముక్క తీసుకొని అరచేతిమీద పొడుచుకున్నాడు. రక్తం చిమ్మింది.. రక్తంలో వేళ్ళు ముంచి గది గోడమీద రాసాడు.


సుచేతా... ఐ హేట్‌యు.

అరగంట గడిచింది. రక్తం గడ్డకట్టుకపోయింది. కోపం చల్లారిపోయింది... ఘనీ భవించిన హృదయాంతరాల్లోంచి ఓ నిర్ణయం పొడుచుకొచ్చింది. అంతే... చేతిలోని కలం రేసుగుర్రమై డైరీ పేజీలో కదిలిపోయింది.

"ఆడది ప్రేమించినా మర్చిపోగలదు కారణం మరొకడి నీడలో నిదిరిస్తుంది. అందుకే ఆడదానికి ప్రేమ తెలీదు. ఆరు సంవత్సరాలు ఆమె తలపుల క్షణం తన ఎముకల్ని సైతం కొరికేశాయి. అయినా తనను ఒక్కసారైనా ఆమె గుర్తు చేసుకోలేదు. అనడానికి ఆమెనీ... ఆమె ఆరోగ్యాన్ని చూస్తేనే తెల్సింది. ఇన్నాళ్ళు ఎవరి కోసం తప్పించాను. ఒక నయవంచకి కోసమా?


కన్న వాళ్ళందర్ని కాలదన్నుకున్నది... ఒక రాక్షసి కోసమా? ఎంత ఆలస్యంగా తెల్సుకున్నాను.

ఇంకా శూన్యంలో భవిష్యత్తు వెలా వెతుక్కోను..నేనెవ్వరి కోసం మిగిలిపోవాలి?''



మరుసటిరోజు చిరంజీవి సినిమా స్పెషల్ మార్నింగ్‌తో విడుదల కానున్నందున ఆరాత్రి థియేటర్‌ను ఊడుస్తున్నాడు స్వీపర్ కొండయ్య... రాత్రి ఒకటి దాటిందేమో అప్పుడు. పల్లీ పొట్టు పాప్‌కార్న్ సంచులు, బఠానీ కాగితాలు... చిం

# సుడిగాలిలోన దీపం



చేసిన టికెట్లుతో నిండిన ప్రతి సీటుని శుభ్రంగా దులిపేస్తున్న వాడల్లా ఒక సీటు దగ్గర ఆగిపోయాడు. వసువు వచ్చని రెండు టికెట్లను ప్రత్యేకంగా సీటు హేండ్‌రాడ్ క్రింద గుచ్చి ఉన్నాయి. జాగర్తగా వాటిని తీసాడు కొండయ్య. టికెట్ల వెనుక వైపు ఏదో రాసివుంది. కొండయ్య కొద్దో గొప్పో చదువుకున్నవాడే... ఉత్సుకతో చీపురు అక్కడే పడేసి బయట వరండా వెలుతుర్లో చదవసాగాడు.

"సుందర్.. నాకు నోటి మాట రావటం లేదు. బాగున్నావా? నన్ను క్షమిస్తావు కదూ..." అని ఒక టికెట్ మీద అందమైన అక్షరాల్తో రాసివుంది. కొండయ్య కేదో లీలగా అర్థమైంది. ఉత్కంఠతో మరో టికెట్‌ని చదివాడు.

"గమనించావా... నా నుదిటి మీది సూరీడు అస్తమించాడు. రెండేళ్ళ క్రితం ఆక్సిడెంట్‌లో ఆయన పోయారు. అందర్నీ పోగొట్టుకున్న నేను నీ గురించి తెల్సుకొని రోజు లేదు. అకస్మాత్తుగా నువ్విక్కడ... ఈ స్థితిలో... నో... రేపు నేను ఇదే షోకి వస్తాను. నువ్వు నా వెంట వస్తావు.. నా భర్తగా... నీ సుచేత"

కొండయ్య నిమిషం పాటు అచేతనమై పోయాడు. సుందర్ రూపం గుండెల్లో మెదలుతుంటే ఎప్పుడూ అతనెందుకంత నిర్లప్తంగా వుంటాడో అర్థమైంది. టికెట్లను భద్రంగా దాచి హాల్ ఊడ్చినట్లు చేసాడు.

ఇంకా తెలవార లేదు.

ఉబలాటం ఆపులోలేని కొండయ్య అయిదు గంటలకే వచ్చి సుందర్ గది తలుపు తట్టాడు. లోపల్లించి ఏ ప్రతిస్పందన రాలేదు. తలుపులు గట్టిగా బాదాడు. ఇంకా లేవలేదని కిటికి తలుపు కొంచెంచ నెట్టి చూశాడు.

కిటికి తెరుచుకోగానే కొండయ్య గుండెల్లో తుఫాన్ తాలూకు భీభత్సం ఒళ్ళంతా వ్యాపించి కన్నుల్లో నయాగిరా జలపాతం దూకింది.

ఆర్ద్రమైన గొంతుతో సుందర్ బాబు.. అని కేకేసి కుప్పకూలిపోయాడు.

గదిలో దూలానికి సుందర్ శవం వ్రేలాడుతోంది... కిటికీ లోంచి రివ్వున వీచిన గాలికి డైరీ పేజీలు రెపరెపలాడాయి. కొండయ్య చేతిలోని రెండు టికెట్లు గాలితోపాటు ఎగిరొచ్చి సుందర్‌ను తాకాయి.

ఆ రాత్రి...


ఎనిమిది గంటలకే దుర్గాటాకీస్ ముందు ఆగిన మారుతి కారులోంచి సుచేత దిగింది... అక్కడ ఏ సుందర్ లేకుండా నిశ్శబ్దాన్ని చూసి ఆమె కనుబొమ్మలు ముడి పడ్డాయి. మేనేజర్ పరుగున వచ్చాడు.

ఆమె అడుగలేదు. మేనేజర్ చెప్పారు

"సారీ మేడం.. ఈ రోజు మా థియేటర్ మూసేశాం. సంతాప సూచకంగా. మీకు తెలీదేమో మా సిబ్బందిలో ఒకరైన సుందర్ అనే గేట్ కీపర్ అకస్మాత్తుగా చనిపోయాడు. అందుకని."

ఆమె నిశ్చేష్టురాలై అలాగే నిలుచ ండిపోయింది. మబ్బులు మూసుకున్న ఆకాశం.. వర్షించటం మొదలెట్టింది.. ఎక్కణ్ణించో ఘంటసాల గొంతు గాలి తరంగాల్లో పడి లీలగా వస్తోంది. "సుడిగాలిలోన దీపం... కడవరకు వెలుగునా???"

## నిగూఢకల్పనకు నిలువు టద్దం



భావ గాంభీర్యాన్ని చిత్రకపట్టే పనితో తనదైన బాణీ నిరూపించుకున్న వాడు బాలసుబ్రహ్మణ్యం ఇరవై రెండేళ్ళ వయసుకే ఇతడు కళాప్రియుల అంచనాల్ని మించి ఎదిగిపోయాడు. బొమ్మకోసం ఎంపిక చేసుకున్న రంగులు కాని లైన్స్ కాని అలవాటైన పద్ధతికి భిన్నంగానూ ఏ మాత్రం అతికనట్టుగానూ కనిపిస్తున్నా పెయింటింగ్ తాలుకు తుది రూపం మాత్రం కళ్ళు మిరుమిట్లు గొలుపుతుంది. ఒక భావ తీవ్రతకు దారి చూపుతూ బాలరో జాలపాటు వెళ్ళాడుతుంది. స్క్రీన్ ప్రింటింగ్ టెక్నిక్‌ను ప్రవేశపెట్టిన అతి తక్కువ మంది చిత్రకారుల్లో సుబ్రహ్మణ్యం ఒకరు. ఈ ప్రక్రియలో ఇతడు గీసిన చిత్రాలు సాంద్రతను చూపడమేకాక లాండ్‌స్కేప్ దృశ్యాల్ని, భారీ ఎత్తు అంశాల్ని బంధించి యివ్వగలుగుతున్నాయి. కళాభిమానుల్ని ఆశ్చర్య చకితుల్ని చేస్తున్నా, తను మాత్రం ఆశించిన స్థాయికి చేరలేదనే అసంతృప్తిని వెల్లడిచేస్తూ నిరంతర కృషి చేస్తున్నాడు. అందులో భాగంగా అతడు గీసే ఎంత చిన్న అంశమైనా ఎంతో అర్థాన్ని ఇముడ్చుకుని చూపరుల ఆలోచనకు పదును పెడుతుంది.

— కె.ఎస్.